# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



## నారు మడి కూడా తడవదు



కాటారం : కాంగ్రెస్ నాయకులు ఇస్త నన్న 3 గంటల కరెంటుతోటి నారు మడి కూడా తడువదు. 10 హెచ్‌పీ మోటర్లు వాడాలనడం సరికాదు. రైతులంతా మోటర్లు ఒకేసారి ఆన్‌చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతయ్. అంతేకాకుండా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయి బోర్లు ఎండి పోతయ్. మళ్లీ రైతులకు గోస మొద లైతది. తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తుండడంతో పంటలు సక్కగ పండించుకుంటున్నం. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ పాల నలో రైతులందరూ సంతోషంగా ఉన్నరు. కాంగ్రెస్ నాయకుల మాటలు రైతులు నమ్మే పరిస్థితి లేదు. బీఆర్ఎస్‌కే మా మద్దతు.

*– బుగ్గారపు రాజేందర్, రైతు, చిదినెపల్లి, కాటారం*

## 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోలేం..



చిట్యాల : 10 హెచ్‌పీ మోటర్లు ఏ రైతూ వాడడు. ఎందుకంటే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయే ప్రమాదం ఉన్నది. మోటర్ ఆన్ చేస్తే నీటి వేగానికి పంటలు కొట్టుకపోతయ్. అంతే కాదు.. బావిలో నీరు త్వరగా అయిపోయి మోటరు మీద భారం పడుతది. కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డికి వ్యవసాయం మీద అవ గాహన లేనట్టున్నది. ఒక వేళ ఆయనకు అవగా హన ఉన్నా రైతులు 10 హెచ్‌పీ మోటర్లు వాడరనే విషయాన్ని గుర్తించాలి. పనికిమాలిన మాటలు మాట్లాడడం మరవాలి. నా పొలానికి రెండు మూడు రోజులకు ఒకసారి నీరు పారిస్తా. కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తుండడంతో వీలున్న సమయంలో పొలానికి నీరు పెడుత. 3 హెచ్‌పీ మోటరు ఉంది. దీంతో పంటకు సరిపడా నీరు అందుతున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్‌ను రైతులకు ఉచితంగా ఇస్తుంటే కాంగ్రెసోళ్లు ఓట్ల కోసం రాజకీయాలు చేస్తున్నరు. రైతులను అర్థం చేసుకున్న నాయకుడు కేసీఆర్. రైతులు, వ్యవసాయంపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి. అందుకే పదేండ్ల పాలనలో రైతు సంక్షేమానికి ఎన్నో పథకాలు తీసుకొచ్చి అమలు చచేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు చరిత్రాత్మకం. ఆయనే సీఎంగా ఉండాలి. అప్పుడే అందరూ ఆనందంగా ఉంటారు.

*– దొడ్ల దేవేందర్‌రెడ్డి, చల్లగరిగె, చిట్యాల*



## రేవంత్ రెడ్డి ఎవుసం చేస్తే తెలుత్తది

మహదేవపూర్ : కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలతో చాలా కష్ట పడ్డం. తిప్పల పడుకుంటనే ఎవుసం చేసినం. కరంట్ సరిగాలేక పంటలకు నీళ్లందకపోయేది. రాత్రి కరంటు ఇస్తుండడంతో టార్చిలైటు పట్టుకొని బాయిలకాడికి పోయేది. అయినా ఎప్పుడు వస్తదో తెల్వకపోయేది. వచ్చినా లోవోల్టేజీ సమస్యతో మోటర్లు కాలిపోయేది. రిపేర్లు చేయించుకుంటా అరి గోసం పడ్డం. అప్పటి ఎవుసంతో అప్పులే మిగిలేది. కంటి నిండ నిద్ర కూడా ఉండకపోయేది. సీఎం కేసీఆర్ వచ్చినంకనే మా రైతుల కష్టాలు తీరినయ్. 24 గంటల ఉచిత కరెంట్, రైతు సంక్షేమ పథకాలతో సంతోషంగ ఎవుసం చేత్తానం. రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల కరెంట్ సాలు. బాయిల కాడ 10 హెచ్‌పీ మోటర్ పెట్టాలని అంటాండు. అసలు ఆయనకు ఎవుసం తెలుసా? చేత్తె తెలుత్తది. బాయిలకాడ 10 హెచ్‌పీ మోటర్ పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయ్. మళ్లా మునుపటి గోసలే మొదలైతయ్. అప్పటి గోసలు తప్పి ఎవుసం చేసుకొని మంచిగ బతుకుతాంటే చూసి ఓర్వలేకనే కాంగ్రెసోళ్లు కుట్రలు చేత్తాండ్రు. రైతులకు మేలు చేసే సీఎం కేసీఆర్ సారే మళ్లా రావాలె.

*–నాగుల సంజీవరెడ్డి, బొమ్మాపూర్, మహదేవపూర్*

## ధరణిని రద్దు చేస్తే మా భూములు ఆగమే..



రేగొండ : ధరణిని రద్దు చేస్తే మా భూములు ఆగమైతయ్. దళారుల దందా కొనసాగుతది. ఏండ్ల తరబడి పట్టాలు లేవు. దళారులు, పటేల్, పట్వారీలను కలిసి లంచం ఇచ్చి నెలల తర బడి ఆఫీసుల చుట్టూ తిరిగినా పట్టాలు కాలేదు. కేసీఆర్ సారు కొత్తగా ధరణి తెచ్చి మా భూములు ఆన్‌లైన్ చేయడంతో పట్టాలు వచ్చినయ్. ఆన్‌లైన్‌లో ఇప్పుడు భద్రంగా ఉన్నయ్. రైతుబంధు కూడా వస్తున్నది. కానీ, కాంగ్రెస్ నాయకులు కారు కూతలు కూస్తూ ధరణిని రద్దు చేస్తం. పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకు వస్తం అంటూ మాట్లాడుతున్నరు. వారిని ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించి తెలంగాణ సత్తాను మరోసారి చాటుతం. తెలంగాణ ప్రజల మంచితనం వాళ్లకు తెల్వదు.

*–కున్నూరు రమేశ్, రైతు, చిన్నకోడెపాక, రేగొండ*

## కేసీఆరే సీఎం కావాలె..

పలిమెల : రైతుల తిప్పలు పోగొట్టడానికి సీఎం కేసీఆర్ ధరణి తెచ్చి దానిని పారదర్శ కంగ అమలు చేస్తుండు. కేసీఆర్ చెప్పినట్టే రైతుల బాధలు తీర్చిండు. ధరణి వచ్చినంక వ్యవసాయ భూముల వివరాలు మొత్తం ఆన్ లైన్‌లోకి వచ్చినయ్. కాంగ్రెసోళ్ల మాట లు నమ్మవద్దు. వారికి ఓటేస్తే ధరణిని రద్దు చేస్తా మంటున్నరు. అట్లయితే తిప్పలు పడా ల్సి వత్తది. ధరణితో భూముల సమస్యలు పూర్తిగా తొలగిపోయినయ్. కాంగ్రెసోళ్లు అధికారంలోకి రాకముందు మస్తు మాటలు చెప్తరు. అధికా రంలోకి వచ్చినంక అమలు చేయరు. రైతుల భూములను ఆగం చేస్తామని చూస్తున్నరు. రైతులంతా బీఆర్ఎస్‌కు ఓటేసి మళ్లీ సీఎం కేసీ ఆర్‌నే ఎన్నుకుంటాం.

**–తోట సమ్మయ్య, లెంకలగడ్డ, పలిమెల**





## 3 గంటల కరెంట్ ఏం చేసుకోవాలె..?

కాళేశ్వరం : కాంగ్రెస్ ఇచ్చే 3 గంటల కరెం ట్‌ను ఏం చేసుకోవాలె. మళ్లా వ్యవసాయం బంద్ చేసుకోవాలె. ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ వల్ల 24 గంటలు కరెంట్ ఉంటాంది. దీంతోటి కాంగ్రెసోళ్లకు కండ్లు మండుతున్నయ్. 3 గంటల కరెంట్ వల్ల పంటలు కూడా పండయి. చాలా ఇబ్బందులు పడాల్సి వత్తది. అందుకే కేసీఆర్‌ని గెలుపించుకోవాలి. లేకుంటే రైతు బతుకు అగం అయితది. ఇంక ధరణి తీసేస్తడంట. ఇది ఎంత వరకు కరెక్టు. ధరణి లేకుంటే నేను ఈ రోజు చాలా బాధపడే వాడిని.

## రెవెన్యూ అధికారులు సతాయించేది..



భూపాలపల్లి రూరల్ : ధరణి లేక ముందు ఏడాదికోసారి పహాణీ తీసుకునే టోళ్లం. ఎందుకంటే మా భూముల న్నాయా? లేక అధికారులు ఎవరి పేరుమీద అన్నా మార్చిండ్రా? అని తెలుకునేందుకు. అప్పుడు రెవెన్యూ అధికారులను నమ్మే పరి స్థితి లేదు. గ్రామాల్లో పలుకుబడి ఉన్నోళ్లు అంతో ఇంతో ఇచ్చి భూములు వారి పేర రాయించుకునేటోళ్లు. తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చిన తర్వాత ఆన్‌లైన్ లోనే చెక్ చేసుకుంటున్నం. ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వకుండా తహసీల్దార్ ఆఫీస్‌లోనే భూమిని రిజిస్ట్రేషన్ చేస్తు న్నరు. గతంలో రిజిస్ట్రేషన్ కోసం దళారులు, డాక్యుమెంట్ రాసేవారికి డబ్బులు ఇయ్యాల్సి వచ్చేది. పాస్ పుస్తకాల కోసం పటేల్, పట్వారీతో పాటు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ఇవ్వకుండా సతాయించేటోళ్లు. ధరణి వచ్చినంక ఆ పరిస్థితి లేదు. నేరుగా ఇంటికే పాస్‌బుక్ వస్తున్నది. ధరణి రైతు లకు చాలా మేలు చేసింది. ఇది ఇలాగే కొనసాగాలి.

*–వంగ నరేశ్, గురిజగడ్డ, భూపాలపల్లి మండలం*

## ఒక మూల కూడా పారదు



టేకుమట్ల : మూడు గంటల కరెంట్‌తో ఒక మూల పారకం కూడా పారదు. ఫలి తంగా పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలైతరు. కరెంట్ 3 గంటలే అంటే 3 లేదా 5 హెచ్‌పీ మోటర్‌కు బదులు 10 హెచ్‌పీ మోటర్ పెట్టాలె. రైతులందరూ ఒక్కసారే మోటర్లు ఆన్ చేస్తే లోడ్ ఎక్కువై మోటర్లు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయి. ఇది ఖర్చుతో కూడుకున్న పనే కదా. ఇగ వ్యవసాయం మానుకొని మళ్ల పనికోసం పట్టణాలకు పోవాల్సి వత్తది. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంట్‌తోటి పంటలకు సరిపోను నీరు పారిం చుకుంటున్నం. మళ్లా కాంగ్రెస్ పాలనలో ఎదురైన కష్టాలంటే పంటలు ఎవ్వరు పండించరు. 3 గంటలు కరెంట్ ఇస్తే వ్యవసాయం బంద్ చేసుకో వాల్సి వస్తది. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రైతులకు అన్ని సౌలతులు అందినయ్. వాళ్లొత్తనే మంచిగుంటది.

*–పండుగ శ్రీనివాస్ యాదవ్, అంకుషాపూర్, టేకుమట్ల*



## రైతులంతా రాత్రి బాయిలకాన్నే ఉండాలె..

రేగొండ : పొరపాటున కాంగ్రెస్ వస్తే రైతులంతా బాయిలకాన్నే ఉండాల్సి వస్తది. వారి పాలనలో కరెంట్ లేక పంటలు ఎండిపోయి, చేసిన అప్పులు తీర్చలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నరు. కొందరు ఎవుసం వదిలిపెట్టి పట్టణాలకు వలసపోయి కూలీ పనులు చేశారు. త్రీ ఫేస్, నాణ్యమైన కరెంట్ ఎప్పుడు అత్తదో, ఎప్పుడు పోతదో గందరగోళంగా ఉండేది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా కరెంట్ ఇవ్వడం వల్ల బువ్వ బుగ్గి లేకుండా బావికాన్నే పడిగాపులు కాసేటోళ్లం. 24 గంటల పాటు అక్కడనే ఉంటూ స్టాటరు ఒత్తుకుంట ఉండేటోళ్లం. అయినా సాలు కూడా పారేది కాదు. గిప్పుడు గా రేంవత్‌రెడ్డి 3 గంటల కరెంట్ సాలు, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్నడు. ఆయన మాటలు నమ్మితే ఇంక ఇండ్లు, పెండ్లాం, పిల్లలు అక్కర లేదు. బాయిల కాడనే పండుకోవాల్సి వస్తది. కేసీఆర్ సార్ ఎవుసం కుటుంబంలో పుట్టిన వాడు కాబట్టి రైతు బాధలు తెలుసు. తెలంగాణ అచ్చినంక 24 గంటల ఉచిత కరెంట్‌తో పాటు సాగు నీరు ఇవ్వడంతో రైతులు పట్టణాలు వదిలి పల్లెలకు వచ్చి మంచిగ ఎవుసం చేసుకుంటున్నం. పగటి పూట బాయికాడికి పోయి పంటలకు నీరు పారించి రాత్రి పిల్లలతో కలిసి ఇంట్ల ఆనందంగా ఉంటున్నం. ఇప్పుడిప్పుడే నాలుగు పైసలు వెను కేసుకుంటున్నం. మాకు దేవునోలె మంచి చేసిన కేసీఆర్ సార్‌కే ఓట్లు వేస్తం. రాక్షసులను రానివ్వం.

*– ఏడెల్లి భగవాన్‌రెడ్డి, రైతు, రేగొండ*

## పటేల్, పట్వారీలతో పడరాని పాట్లు



కృష్ణకాలనీ : ఇదివరకు కాంగ్రెసోళ్ల పాల నలో పటేల్, పట్వారీల చేతుల్లో రైతులు పడరాని పాట్లు పడేది. తెలంగాణ సర్కారు వచ్చినంక ధరణితోటి రైతులకు చాలా వరకు మేలు జరిగింది. ఇది వరకు జరిగిన తప్పులను సరిదిద్దుతూ రైతుల భూము లకు భద్రత కల్పిస్తున్నరు. ధరణి మంచిగు న్నది. చిన్న చిన్న వంకలు చూపుతూ కాంగ్రెసోళ్లు పటేల్, పట్వారీల రోజులను తీసుకు వస్తామని చెప్పి రైతులకు అన్యాయం జరిగే పనులు చేస్తున్నరు. అప్పటి కాలం అయితే మళ్లా లంచాలు పెరుగుతయి. అలాంటి రోజులు రావాలని ఎవరూ కోరు కోరు. ధరణితోనే రైతుల భూములకు భద్రత ఉంటది.

*–కర్క మల్లారెడ్డి, రైతు, కాశీంపల్లి, జయశంకర్ భూపాలపల్లి*